RNI No.: TELTEL/2011/47101

# అక్షర వార్త
దినపత్రిక

AKSHARA VAARTHA

సంపుటి: 13 సంచిక : 291 కరీంనగర్ శుక్రవారం, ఏప్రిల్ 18, 2025 వెల : రూ॥1/- పేజీలు : 8

## మార్చి 2026 నాటికి దేశంలో
# నక్సలిజాన్ని అంతం చేస్తాం

న్యూఢిల్లీ: మార్చి 31, 2026 నాటికి దేశం నుండి నక్సలిజం నిర్మూలించబడుతుందని, కేంద్ర సాయుధ పోలీసు దళాలు (CAPF), CRPFలు ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తాయని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా గురువారం అన్నారు. మధ్యప్రదేశ్‌లోని నీముచ్ జిల్లాలో జరిగిన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (Central Reserve Police Force) 86వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పినట్లుగా, మార్చి 31, 2026 నాటికి దేశంలో నక్సలిజం ముప్పు అంతమవుతుంది. ముఖ్యంగా దాని కోబ్రా (Commando Battalion for Resolute Action) యూనిట్ ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది" అని ఆయన అన్నారు. ముందుగా, అమిత్ షా(Union Home Minister Amit Shah) సీఆర్పీఎఫ్ రైజింగ్ డే పరేడ్‌ను పరిశీలించారు. ఉత్సవ కవాతుకు హాజరయ్యే ముందు, ఆయన మరణించిన వీరులకు నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమం సీఆర్పీఎఫ్ (CRPF) 86వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉందని అధికారిక ప్రకటనలో తెలిపారు. 1950లో ఈ రోజున అప్పటి హెూం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్(Sardar Vallabhbhai Patel) జెండాను బలగాలకు బహూకరించినందున, ప్రతి సంవత్సరం మార్చి 19న సీఆర్పీఎఫ్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం, విస్తృత వేడుకల్లో భాగంగా ఏప్రిల్ 17న కవాతు నిర్వహించబడిందని ప్రకటనలో తెలిపింది. బ్రిటిష్ పాలనలో జూలై 27, 1939న నీముచ్‌లో 'క్రౌన్ రిప్రజెంటేటివ్ పోలీస్' స్థాపించబడింది. దీనిని డిసెంబర్ 28, 1949న హెూం మంత్రి పటేల్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌గా పేరు మార్చారు. రాచరిక రాష్ట్రాల ఏకీకరణ నుండి అంతర్గత భద్రత, తిరుగుబాటు-ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలు, అంతర్జాతీయ శాంతి పరిరక్షణ, వీఐపీ భద్రత, విపత్తు నిర్వహణ వరకు అనేక రంగాలలో సీఆర్పీఎఫ్ బలమైన పాత్ర పోషించిందని అమిత్ షా పేర్కొన్నారు.

## 100 కోట్లు పలికే భూములను 30 లక్షలకే అమ్మారు: మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్: 400 ఎకరాలకు ప్రైవేటుపరం చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదని తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గురువారం గాంధీభవన్ లో ఏర్పాటు చేసినా మీడియా సమావేశంలో తెలిపారు. ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు పడ్డారని అన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎక్స్ లో పెట్టిన వీడియోలు తొలగించారని, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా కేటీఆర్ తప్పుదోవపట్టిస్తున్నారని అన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించిందని, కేటీఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఎకరం రూ.100 కోట్లు పలికే భూములను రూ.30 లక్షలకే అమ్మారని, బీఆర్ఎస్ ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత రౌడినని స్వయంగా చెప్పుకుంటున్నరాని, రౌడి వ్యక్తిత్వం కాబట్టే ఢిల్లీ వరకు వెళ్లి లిక్కర్ స్కామ్ కు పాల్పడ్డారని ఆయన వెల్లడించారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకున్నదని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు.



## ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కి శుభాకాంక్షలు తెలిపిన వి ఎస్ ఆర్

హైదరాబాద్ : భారత రాష్ట్ర సమితి పార్టీ నుంచి శాసనమండలి సభ్యునిగా ఎన్నికైన డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ కు మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు,కార్మిక నాయకులు వి శ్రీనివాస్ రెడ్డి నాయిని దేవేందర్ రెడ్డి తో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసనమండలి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ శ్రవణ్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగిందని వారికున్నటువంటి ప్రవీజ్ఞానము చాలా గొప్పదని ప్రజల తరపున తన గొంతుకను శాసనమండలిలో వినిపిస్తారని,ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుంటారని తెలిపారు.

## పిల్లల పోష్టికాహారం ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

### ఐసిడిఎస్ తుక్కుగూడ సెంటర్లో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి

మహేశ్వరం:పిల్లల పోష్టికాహారం ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని మహేశ్వరం ప్రాజెక్ట్ సిడిపిఓ శాంతి అన్నారు. ఐసిడిఎస్ మహేశ్యం ప్రాజెక్ట్ పరిధిలోని మహేశ్వరం మండలం తుక్కుగూడ పెక్టార్ లోని మంఖల్ అంగువాడి కేంద్రంతో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాజె సిడిపిఓ శాంతి సమక్షంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాంతి మాట్లాడుతూ ప్రతి బిడ్డ తల్లి గర్భంలో 1270 రోజులు మొదటి సం?రం 365 రోజులు రెండవ సం?ల 365 రోజులు మొత్తం 1000 రోజులు అని ఈ సమయంలో తల్లి తీసుకొనే పొష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతల గురించి బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు 6నెలల వరకు కేవలం తల్లి పాలు 6నెలల తర్వాత అనుబంధ పోషకాహారం ఇచ్చే మోతాదు ల గురించి వివరించారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఆత ర్వాత వంటల పదర్శన (రాగిజావ,జొన్న జావా చేయడం తెలిపారు.కిశోరి బాలికలకు పోషకాహారం పై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. మహేశ్వరం డాక్టర్స్, బరగుకుల్ల గురు ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శంకర నాయక్, ఐసిడిఎస్ సూపర్ వైజర్- విద్యావతి, అంగన్వాడి టీచర్ తుక్కు గూడ సెక్టార్ మమత, నిర్మల వెంకటేశం, అనిత కవిత పావని, మంజుల, ఆండాలు శోభ తదితరులు పాల్గొన్నారు.




# మోటార్లు వాడు.. నీళ్లను తోడు



## నీళ్లను తోడేస్తున్న హాస్టల్ నిర్వాహకులు పక్కనోళ్ళ నీటినీ వాడేస్తున్న వైనం, వాళ్ళ పరిస్థితి ఏంటని ఎండీ అశోక్ ప్రశ్న

హైదరాబాద్, :

హాస్టల్లో నిర్వహిస్తున్న వారు వాటర్ వర్క్ సరఫరా చేస్తున్న నీటిని ఏ విధంగా తోడేస్తున్నారో బట్టబయలు చేశారు వాటర్ వర్క్స్ అధికారులు. సాగునీటికి వాడే మోటర్లను తాగు నీటిని లాగేందుకు వినియోగిస్తున్నట్లు తనిఖీల్లో బయటపడిందని వాటర్ వర్క్స్ ఎండి అశోక్ కుమార్ వెల్లడించారు. వేసవికాలం సందర్భంగా మధుర నగర్, ఎస్సార్ నగర్ లో నిర్వహిస్తున్న పలు హాస్టలను ఆయన తనిఖీలు చేశారు. జలమండలి అందిస్తున్న నీటిని విచ్చలవిడిగా వినియోగిస్తూ, వ్యవసాయా నికి వాడే మోటర్ల ద్వారా తోడేస్తూ, ఇతరులకు నీళ్లు సరఫరా అవ్వకుండా అడ్డుకుంటున్నట్లు ఆయన గుర్తించారు. ఎస్సార్ నగర్ మధురానగర్ లోని పలు హాస్టళ్లు నివాస సముదాయాల్లో ఆయన తనిఖీలు నిర్వహించగా అసలు నిజాలు వెలుగులోకి వచ్చినట్లు ఆయన వెల్లడించారు. తాజాగా చేపట్టిన తనిఖీల్లో 32 మోటార్లను, 38 మందికి జరిమానా విధించినట్లు ఆయన స్పష్టం చేశారు. నీటిని తోడెందుకు వినియోగించిన ఆయా మోటార్లను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. నియమాలను ఉల్లంఘించి మోటర్లు పెట్టి నీటిని తోడేస్తున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా మళ్లీ తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో నీటి సరఫరా పై ఆయన ఆరా తీశారు అందులో భాగంగానే గత రెండు రోజులుగా మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ కార్యక్రమంలో ఆయనే స్వయంగా పాల్గొని పలు ప్రాంతాల్లో తనిఖీలు చేసి అసలు నిజాలను బయటపెట్టారు. జలమండలి సరఫరా చేసే నీటిని అక్రమంగా మోటార్ల సాయంతో తోడేస్తున్నారని ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఎస్ఆర్ నగర్, మధురానగర్ లో హాస్టళ్లు, వాణిజ్య సముదాయాలు ఉన్న ప్రాంతం లో లో-ప్రెషర్ తలెత్తుతున్న ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేశారు. కొందమంది నియోగదారుల ఇండ్లలో అక్రమంగా మోటార్లు వినియోగిస్తున్న వారితో మాట్లాడి వారి మోటార్లను సీజ్ చేసి జరిమానా విధించారు. తనిఖీల్లో భాగంగా ఎండీ అశోక్ రెడ్డి స్థానిక హాస్టల్ ప్రాంగణంను పరిశీలించగా,ఆ యజమాని నల్లాకు వ్యవసానికి వినియోగించే 2 హెచ్ పి మోటర్ తో నీటిని తోడుతున్నట్లు గమనించారు. సదరు యజమాని పై ఎండీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పది ఇళ్లకు సరిపడా నీటిని నువ్వు ఒక్కడే వాడితే మిగతా వాళ్ళకి ఏమైపోవాలని సదరు హాస్టల్ యజమానిని నిలదీశారు. ఇలా తప్పు చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆ హాస్టల్ కు నెలవరకు నీటిని నిలిపివేసి, ట్యాంకర్ సైతం బుక్ చెయ్యకుండా బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులను ఆదేశించారు. ఇదే ప్రాంతంలో మరో భవనానికి సైతం వ్యవసాయ మోటార్ వాడుతున్నట్లు గుర్తించారు.అ భవనం నల్ల కనెక్షన్ తొలగించి, నెలవరకు ట్యాంకర్ తో నీటి సరఫరా చేయరాదని ఎండీ అధికారులకు ఆదేశించారు. వారంరోజుల పాటు ఎస్ ఆర్ నగర్ లో డ్రైవ్ ఎస్ ఆర్ నగర్ ప్రాంతంలో ప్రతిరోజూ వాటర్ సప్లై సమయంలో తనిఖీ చేసి మోటార్లు వినియోగించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ డ్రైవ్ మరో 60 రోజుల వరకు నగరం అంతా కొనసాగుతుందని, మోటార్లు బిగించి పట్టుబడితే మోటార్లు సీజ్ చేస్తారని, రెండోసారి కొనసాగిస్తే 5 వేలు రూపాయల జరిమానా విధించి, కేసులు నమోదు చేస్తామని, స్పష్టం చేశారు. కాబట్టి వినియోగదారులు నల్లాకు మోటార్లు బిగించవద్దని ఈ సందర్భంగా ఎండీ హెచ్చరించారు.

మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో జలమండలి ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి సారించింది. హైదరాబాద్ నగరంలో లో ప్రెజర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో నీటి వృధాను అరికట్టాలని చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు.రెండు రోజులు తకీల్లో 175 ఇల్లీగల్ మోటర్లని గుర్తించగా, 64 ఇల్లీగల్ మోటార్లు సీజ్ చేసి మరో 84 మందికి నీటి వృధా చేసినందుకు పెనాల్టీ విధించినట్లు ఎండి అశోక్ కుమార్ తెలిపారు. కాగా ఇప్పటివరకు పైన ఉన్న వినియోదారులు అక్రమంగా మోటార్లు ఉపయోగించి నీటిని తోడడంతో లో లైన్ కుటుంబాలకు లో ప్రెజర్ లో సరఫరా కావడంతో నీరు సరిపోక ఇబ్బంది పడేవారు. ఇప్పుడు జలమండలి అధికారులు మోటార్లను తొలగించడంతో వారికి సరైన ప్రెసర్ తో నీటి అందడంతో ఆనందం వ్యక్తం చేసి జలమండలి అధికారులను అభినందించారు.

మోటార్ ఫ్రీ టాప్ డ్రైవ్ లో రెండో రోజు ఇప్పటివరకు అన్ని డివిజన్ లలో కలిపి మొత్తం 134 ఇల్లీగల్ మోటర్లని గుర్తించి 32 సీజ్ చేయగా మరో 38 మంది వినియోగదారులకు అక్రమంగా మోటార్లు ఉపయోగించినందుకు.. నీటి వృధా చేసినందుకు పెనాల్టీ విధించారు. అత్యధికంగా ఓ అండ్ ఎమ్ డివిజన్ లో 6 ఎస్ఆర్ నగర్ పరిధిలో 20 మోటార్లు సీజ్ చేసి పెనాల్టీ వేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి సివిఓ గ్యానేందర్ రెడ్డి, సిఐ లక్మారెడ్డి, జీఎం హరి శంకర్, డీజీఎంలు ఇతర అధికారులు పాల్గొన్నారు.



